నమస్తే తెలంగాణ
నిపుణ II Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
శనివారం 4 నవంబర్ 2023

అవర్ కామన్ ఫ్యూచర్ అనే సెమినార్ రిపోర్ట్ ఏ కమిషన్‌కు చెందినది?
బ్రట్ లాండ్ కమిషన్

సైలెంట్ స్ప్రింగ్ గ్రంథ రచయిత ఎవరు?
రేచల్ కార్సన్

మూర్త దశలో ఉన్న విషయాలకు ప్రాధాన్యం ఇచ్చేది?
విజ్ఞానశాస్త్రం

జ్ఞానం పునాది వేటి మీద ఆధారపడి ఉంటుంది?
యథార్థాలు

# రాజ్యాంగంలో ప్రవేశిక అంతర్భాగం కాదు అన్నది ఎవరు?




**1. కింది వాటిలో భారత రాజ్యాంగానికి మూలాధారమైన పునాది ఏది?**
ఎ) ప్రజాస్వామ్య, గణతంత్ర ప్రభుత్వం
బి) రాజ్యాంగం లౌకికత్వాన్ని కలిగి ఉండటం
సి) ప్రాథమిక హక్కులకు ఆదేశిక సూత్రాలకు మధ్య స్పష్టత ఉండటం
డి) రాజ్యాంగం సమాఖ్య విధానాన్ని కలిగి ఉండటం
**పైవాటిలో సరైనది ఏది?**
1) ఎ, బి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) బి, సి, డి

**2. ప్రవేశిక ఇలా మొదలవుతుంది. భారతదేశం ఒక..**
1) సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర
2) సార్వభౌమ, ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకిక, గణతంత్ర
3) సామ్యవాద, ప్రజాస్వామ్య, సార్వభౌమ, లౌకిక, గణతంత్ర
4) ప్రజాసామ్య, సార్వభౌమ, లౌకిక, సామ్యవాద, గణతంత్ర

**3. ప్రవేశికకు సంబంధించి కింది వాటిలో సరైన వ్యాఖ్య ఏది?**
ఎ) భారత రాజ్యాంగ స్వభావాన్ని తెలుపుతుంది
బి) భారత రాజ్యాంగ లక్ష్యాలను తెలుపుతుంది
సి) భారత రాజ్యాంగ అధికారానికి మూలం ఎవరో తెలుపుతుంది
డి) భారత రాజ్యాంగం ఆమోదం గురించి తెలుపుతుంది
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

**4. కింది స్టేట్‌మెంట్లలో సరైంది ఏది?**
1) సర్వసత్తాకాధికారం (సార్వభౌమాధి కారం) రాజ్యానికి ఉంటుంది రాజ్యమే అధి కారాన్ని చలాయిస్తుంది
2) సర్వసత్తాకాధికారం ప్రభుత్వంలో ఉంటుంది. ప్రభుత్వమే దాన్ని చలాయిస్తుంది
3) సర్వసత్తాకాధికారం రాజ్యంలో ఉంటుంది. ఆ అధికారాన్ని ప్రభుత్వం చలాయిస్తుంది.
4) సర్వసత్తాకాధికారం ప్రభుత్వంలో ఉంటుంది. ఆ అధికారాన్ని రాజ్యం చలాయిస్తుంది

**5. 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికలో చేర్చిన పదాలు?**
ఎ) సామ్యవాద బి) లౌకిక
సి) సమగ్రత డి) సార్వభౌమ
**పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?**
1) ఎ, బి 2) ఎ, బి
3) ఎ, బి, సి 4) ఎ, సి

**6. కింది వాటిని జతపరచండి.**
ఎ) రాజ్యాంగం తాళం చెవి వంటిది 1) ఠాకూర్‌దాస్ భార్గవ
బి) భారత రాజ్యాంగానికి ఆత్మవంటిది 2) ఎర్నెస్ట్ బార్కర్
సి) భారత ప్రజల కలల సాకారం 3) అల్లాడి కృష్ణస్వామి
1) ఎ-3, బి-2, సి-1
2) ఎ-1, బి-2, సి-3
3) ఎ-2, బి-1, సి-3
4) ఎ-1, బి-3, సి-2

**7. భారత రాజ్యాంగం మౌలిక స్వరూపం సిద్ధాంతాన్ని వివరించేది?**
1) రాజ్యాంగం మౌలిక స్వరూపం, స్వభావాన్ని మార్చడానికి వీలులేదు
2) రాజ్యాంగంలో అంశాలను మార్పు చేయాలంటే పార్లమెంటుతోపాటు రాష్ట్ర శాసనసభల తీర్మానం అవసరం
3) రాజ్యాంగంలోని అంశాలను సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సూచన మేరకు మార్పు చేయాలి 4) పైవేవీకాదు

**8. రాజ్యాంగ ప్రవేశికలో ఇండియా గురించి ఎలా పేర్కొన్నారు?**
1) భారత ప్రజలమైన మేము మాకు మేముగా రాజ్యాంగాన్ని రూపొందించి సమర్పించుకుంటున్నాం
2) రాజ్యాంగ సభ సభ్యులమైన మేము
3) భారత పౌరులమైన మేము మాకు మేముగా రాజ్యాంగాన్ని రూపొందించి సమర్పించుకుంటున్నాం
4) రాజ్యంగ సభలోని ప్రజలమైన మేము

**9. రాజ్యాంగ ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగమే అనే భావనకు మూలం?**
1) రాజ్యాంగంలో లిఖితబద్ధంగా ఉంది
2) భారత సమాజంలో ఉన్న సంప్రదాయం
3) భారత పార్లమెంట్ చట్టం ద్వారా అవతరణ
4) సుప్రీంకోర్టు తీర్పు ద్వారా అవతరణ

**10. ప్రవేశికలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే అంశాలు వేటి ప్రభావం చేత భారత రాజ్యాంగంలో చేర్చారు?**
1) ఫ్రెంచ్ విప్లవం 2) రష్యా విప్లవం
3) అమెరికా స్వాతంత్ర్యం
4) యూ.ఎన్. చార్టర్

**11. న్యాయపరమైన, రాజకీయ పరమైన సర్వసత్తాక అధికారాల మధ్య తేడాను ప్రధానంగా పేర్కొన్నవారెవరు?**
1) ఆస్టిన్ 2) దగుయిట్
3) డైసీ 4) లాస్కీ

**12. కింది వాటిని జతపరచండి.**
ఎ) రాజ్యాంగ మౌలిక స్వరూపం 1) బేలా బెనర్జీ VS స్టేట్ ఆఫ్ బిహార్
బి) బ్యాంకుల జాతీయాకరణ 2) గోలక్‌నాథ్ VS స్టేట్ ఆఫ్ పంజాబ్
సి) ప్రాథమిక హక్కులు సవరించే అధికారం పార్లమెంటుకు లేదు 3) ఆర్.సి. కూపర్ VS యూనియన్ ఆఫ్ ఇండియా
డి) ఆస్తుల జాతీయం, నష్టపరిహారం 3) కేశవానంద భారతి VS కేరళ ప్రభుత్వం
1) ఎ-1, బి-3, సి-2, డి-4
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**13. రాజ్యాంగ ప్రవేశిక ప్రకారం ఏయే విషయాల్లో స్వేచ్ఛను పొందవచ్చు.?**
ఎ) ఆలోచన, భావప్రకటన
బి) అంతస్థు, అవకాశాలు
సి) విశ్వాసం నమ్మకం ఆరాధన
డి) సాంఘిక, ఆర్థిక, రాజకీయ
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**14. భారత రాజ్యాంగం ప్రవేశికను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా సవరించారు?**
1) 44వ రాజ్యాంగ సవరణ చట్టం
2) 42వ రాజ్యాంగ సవరణ చట్టం
3) 56వ రాజ్యాంగ సవరణ చట్టం
4) ఇది సవరించబడలేదు

**15. భారత రాజ్యాంగానికి ప్రవేశిక కీ నోట్ అని అన్నది ఎవరు?**
1) ఎర్నెస్ట్ బార్కర్ 2) కె.యం. మున్షి
3) బి.ఆర్.అంబేద్కర్ 4) డి.డి. బసు

**16. కింది పదాలను ప్రవేశికలో ఉన్న వరుస క్రమంలో అమర్చండి?**
ఎ) సామ్యవాద బి) ప్రజాస్వామ్యం
సి) సార్వభౌమాధికారం డి) లౌకిక
1) సి, ఎ, డి, బి 2) ఎ, బి, సి, డి
3) బి, డి, ఎ, సి 4) డి, సి, బి, ఏ

**17. లౌకిక పదం గురించి కింది స్టేట్ మెంట్లు పరిశీలించండి?**
ఎ) ఇది మతపరమైన తాత్వికతను పెంపొందిస్తుంది
బి) రాజకీయాల నుంచి వేరు చేస్తుంది
సి) అది మతపరమైన సంస్థలకు ప్రభుత్వం మద్దతును నిషేధిస్తుంది
డి) అది మత భావాలను ఆదర్శాలను వ్యతిరేకిస్తుంది
1) బి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ, బి, సి

**18. కింది వాటిలో ఏది రాజ్యాంగ పీఠికలో భాగం?**
1) భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్యంగా తీర్చిదిద్దడానికి కృతనిశ్చయులమై ఈ రాజ్యాంగాన్ని చర్చించి ఆమోదించి మాకు మేం సమర్పించుకుంటున్నాం
2) పార్లమెంట్ సభ్యులమైన మనం ఈ రాజ్యాంగాన్ని చర్చించి ఆమోదించి మనకు మనం సమర్పించుకుంటున్నాం
3) రాజ్యాంగ పరిషత్ సభ్యులమైన మనం చర్చించి ఆమోదించి మనకు మనం సమర్పించుకుంటున్నాం
4) పైవేవీకాదు

**19. ప్రియాంబుల్ లేదా ప్రవేశికను రచన సంఘం ముందు ప్రవేశ పెట్టిన వ్యక్తి?**
1) బి.ఎన్.రావు 2) అంబేద్కర్
3) నెహ్రూ 4) పటేల్

**20. భారత రాజ్యాంగ ప్రవేశిక ఎన్నిసార్లు సవరించారు?**
1) ఒక సారి 2) రెండు సార్లు
3) మూడు సార్లు
4) ఎప్పుడు చేయలేదు

**21. పీఠిక భారత రాజ్యాంగానికి ఆత్మ వంటిది, రాజ్యాంగంలోని విలువైన భాగం, రాజ్యాంగంలో పొందు పరిచిన రత్నం వంటిది అని ఎవరు అభిప్రాయ పడ్డారు?**
1) ఠాకూర్ దాస్ భార్గవ
2) కె.వి. కామత్
3) నరేంద్ర దాస్ భార్గవ
4) బి.ఆర్. అంబేద్కర్

**22. కింది వాటిలో ఏడో రాజ్యాంగ సవరణ చట్టం 1956లో వీలు కల్పించినప్పటికీ ఇంతవరకూ విధానమండలి లేని రాష్ట్రం ఏది?**
1) మహారాష్ట్ర 2) బిహార్
3) కర్ణాటక 4) మధ్యప్రదేశ్

**23. ప్రవేశికను మొదటిసారిగా ఏ రాజ్యాంగ సవరణ ద్వారా సవరించారు?**
ఎ) 24 బి) 42
సి) 44 డి) పైవేవీకావు

**24. భారత రాజ్యాంగ మౌలిక స్వరూపం అంటే ఏమిటి?**
1) రాజ్యాంగంలోని కొన్ని అంశాలు ఎంత ముఖ్యమైనవంటే వాటిని సవరించడం గాని, రద్దు చేయడం గాని చేయరాదు
2) ప్రాథమిక హక్కులను రద్దు చేయరాదు
3) 368 ప్రకరణలో పేర్కొన్న విధంగా మినహా మరేవిధంగా రాజ్యాంగాన్ని సవరించకూడదు
4) రాజ్యాంగ పీఠికను సవరించకూడదు

**25. రాజ్యాంగంలో ప్రవేశిక భాగం కాదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?**
1) బేరుబారీ కేసు
2) గోలక్‌నాథ్ కేసు
3) కేశవానంద భారతి కేసు
4) పైఅన్ని కేసుల్లో

**26. రాజ్యాంగంలో ప్రవేశిక అంతర్భాగం కాదు అన్నది ఎవరు?**
1) రాజేంద్ర ప్రసాద్ 2) మహావీర్ త్యాగి
3) బి.ఆర్. అంబేద్కర్ 4) పాల్కీవాలా

**27. ప్రవేశికకు సంబంధించి..**
ఎ) దీన్ని న్యాయస్థానాల ద్వారా అమలు పరచవచ్చు
బి) రాజ్యాంగం ఏర్పరిచిన అమలు చేయాల్సిన లక్ష్యాలను తెలుపుతుంది
సి) రాజ్యాంగాన్ని చట్టపరంగా అన్వయించడంలో భాషాపరంగా సంశయమేర్పడినప్పుడు ప్రవేశిక తోడ్పడుతుంది
డి) రాజ్యాంగం ప్రజాధికారంపై ఆధారపడుతుందని ప్రకటిస్తుంది
**పైవాటిలో సరైనవి**
1) ఎ 2) ఎ, బి
3) బి, సి 4) బి, సి, డి

**28. ప్రవేశికలో పొందుపరిచిన కొన్ని ఆదర్శాలు మొదట ఎక్కడ పేర్కొన్నాకె?**
1) సంపూర్ణ స్వరాజ్ సందర్భంగా రావినది ఒడ్డున నెహ్రూ ఉపన్యాసంలో
2) నెహ్రూ నివేదికలో
3) భారతదేశ కాంగ్రెస్ కరాచీ సమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో
4) రాజ్యాంగ సభ ఆమోదించిన లక్ష్యాల తీర్మానంలో

**29. కింది వాటిలో ప్రవేశిక నుంచి స్పష్టంగా వెల్లడవుతున్న అంశాలు ఏవి?**
1) రాజ్యాంగం ఎప్పుడు ఆమోదించబడింది
2) సాధించవలసిన ఆదర్శాలు
3) ప్రభుత్వ వ్యవస్థ
4) అధికారానికి ఆధారం

**30. కింది వాటిలో భారత రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్న పదాల క్రమం ఏది?**
1) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర
2) సామ్యవాద, లౌకిక, సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర
3) లౌకిక, సర్వసత్తాక, ప్రజాస్వామ్య సామ్యవాద, గణతంత్ర
4) సర్వసత్తాక, ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర

**31. అవతారిక రాజ్యాంగంలో భాగమా? కాదా? అనే అంశాన్ని విశదీకరించాల్సిందిగా రాష్ట్రపతి సుప్రీంకోర్టును కోరగా అది తీర్పునిస్తూ ప్రవేశిక(అవతారిక) రాజ్యాంగంలో అంతర్భాగం కాదని ఏ కేసులో పేర్కొంది?**
1) బేరుబారీ
2) కేశవానంద భారతి
3) ఎస్.ఆర్. బొమ్మై 4) మినర్వా మిల్స్

**32. మనం కలలు కన్న ఒక ఆదర్శ రాజ్యాంగం అనే భావనను రాజ్యాంగ ప్రవేశిక పేర్కొంటుంది అని అన్నది ఎవరు?**
1) మహావీర్ త్యాగి
2) బి.ఆర్ అంబేద్కర్
3) కృష్ణస్వామి అయ్యర్
4) కె.ఎమ్. మున్షి

**33. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికలో సామ్యవాద లౌకిక - అనే పదాలను చేర్చారు?**
1) 41వ రాజ్యాంగ సవరణ
2) 42వ రాజ్యాంగ సవరణ
3) 43వ రాజ్యాంగ సవరణ
4) 44వ రాజ్యాంగ సవరణ

**34. కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ) ప్రవేశిక అనేది మన రాజ్యాంగ తత్వాన్ని తెలుపుతుంది.
బి) ప్రవేశికకు, సామ్యవాద, లౌకిక, సమగ్రత అనే పదాలను 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.
సి) మన రాజ్యాంగ ప్రవేశికకు ఆధారం నెహ్రూ ప్రవేశ పెట్టిన ఆశయాలు- లక్ష్యాల తీర్మానం
**పై వాటిలో సరైనవి?**
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) పైవేవీకాదు

**35. భారత రాజ్యాంగంలో ఆర్థిక న్యాయం అనే భావన ఎక్కడ పొందు పరిచారు?**
1) ప్రవేశిక, ప్రాథమిక హక్కులు
2) ప్రవేశిక, ఆదేశిక సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు
4) పైవేవీకాదు

**36. సౌభ్రాతృత్వం అనే పదాన్ని రాజ్యాంగ ప్రవేశికలో చేర్చాలని ప్రతిపాదించినది ఎవరు?**
1) బి.ఆర్. అంబేద్కర్
2) రాజేంద్ర ప్రసాద్
3) కృష్ణస్వామి అయ్యర్ 4) నర్సింగ్‌రావు

**37. కింది లక్ష్యాల్లో భారత రాజ్యాంగం ప్రవేశికలో పొందుపరచనిది ఏది?**
1) ఆలోచన స్వేచ్ఛ
2) భావ ప్రకటన స్వేచ్ఛ
3) విశ్వాస స్వేచ్ఛ
4) ఆర్థిక పరమైన స్వేచ్ఛ

## సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-2 | 2-1 | 3-1 | 4-3 |
| 5-3 | 6-3 | 7-1 | 8-1 |
| 9-4 | 10-1 | 11-3 | 12-4 |
| 13-2 | 14-2 | 15-1 | 16-1 |
| 17-3 | 18-1 | 19-3 | 20-1 |
| 21-1 | 22-4 | 23-2 | 24-1 |
| 25-1 | 26-2 | 27-1 | 28-4 |
| 29-4 | 30-1 | 31-1 | 32-3 |
| 33-2 | 34-3 | 35-2 | 36-1 |
| 37-4 | | | |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639